ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 16. కిరీటం

పాఠం



అల్లీబిల్లీ జాబిల్లి
అల్లరిచేసే మా మల్లి
పట్టుచీర కట్టింది
బొట్టు కాటుక పెట్టింది
చేతికి గాజులు తొడిగింది
కాళ్లకు గజ్జెలు కట్టింది

నడుముకు ఒడ్డాణం పెట్టింది
మెడలో హారం వేసింది
జడలో మల్లెలు తురిమింది
తలకు కిరీటం పెట్టింది
ఎత్తుపీటపై కూర్చుంది
తానే రాణినని మురిసింది.



## వినండి - మాట్లాడండి



(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం బొమ్మను చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) పాప తలపై ఏముంది? ఎందుకు పెట్టారు?

(ఈ) మీరు ఫోటో ఎప్పుడైనా దిగారా? ఎప్పుడు?

(ఉ) పాపను ఎవరెవరు ముస్తాబు చేశారు? ఎందుకు?

(ఊ) పాపలా ఎవరెవరు కిరీటం పెట్టుకుంటారు?



## చదవండి

(అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. అల్లీబిల్లీ జాబిల్లి.
2. పట్టుచీర కట్టింది.
3. గేయంలో 'ది' తో ముగిసే పదాలను (ఉదా: పెట్టింది) గుర్తించి '◯' చుట్టండి.
4. గేయంలో 'ి', 'ీ' ఉండే అక్షరాలను గుర్తించి '◯' చుట్టండి.

(ఆ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లోని 'ి', 'ీ' ఉన్న పదాలకు '◯' చుట్టండి.



కాకి తలపై కిరీటం ఉంది.



కిరీటం పక్కన పెట్టి కాకి నీళ్లు తాగుతున్నది.



కాకి కిరీటం చిలుక పెట్టుకుంది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished

(ఇ) కింది గళ్లల్లోని ‘ ి ’, ‘ ీ ’ తో ఉన్న అక్షరాల్లో తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ి | కి | గి | చి | జి | టి | డి | తి | ది | ని | పి | బి | మి | యి | రి | లి | వి | శి | సి |
| ీ | కీ | గీ | చీ | జీ | టీ | డీ | తీ | దీ | నీ | పీ | బీ | మీ | యీ | రీ | లీ | వీ | శీ | సీ |

(ఈ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.



| సంచి | సీసా | విమానం | మీసం | కిరీటం |
|---|---|---|---|---|
| సం | చి | సీ | సా | వి | మా | నం | మీ | సం | కి | రీ | టం |

© SCERT not to be republished

(ఉ) కింద గీత గీసిన అక్షరాల్లో తేడాను గుర్తిస్తూ పదాలు చదవండి.

| ి / ఇ | | ీ / ఈ | ి / ఇ | | ీ / ఈ |
|---|---|---|---|---|---|
| కిటికి | - | కీటకం | నిజం | - | నీడ |
| గిలక | - | గీత | పిలక | - | పీట |
| చిలక | - | చీమ | మిరప | - | మీగడ |
| జింక | - | జీడి | వరి | - | లారీ |
| తిగ | - | తీగ | చలి | - | లీల |
| సినిమా | - | సీసా | శివ | - | శీను |

(ఊ) కింది పదాలు చదవండి. సరైన పదాలు జతపరచి రాయండి.

| | | | |
|---|---|---|---|
| గాలి | అరిచింది | 1. | కాకి అరిచింది |
| సీసా | వీచింది | 2. | |
| కాకి | పగిలింది | 3. | |
| పాప | ఉరిమింది | 4. | |
| కాయ | పాడింది | 5. | |
| చీమ | కాసింది | 6. | |
| ఆకాశం | పాకింది | 7. | |

(ఎ) కింది వాక్యాలను చదవండి.

1. ఈ సీసా పాలసీసా.
2. కాలిమీద చీమ పాకింది.
3. బీరతీగ మీద కాకి వాలింది.
4. నీలిమ పాట పాడింది.
5. ఈ కిరీటం నీకా? నాకా?





## రాయండి

(అ) కింది అక్షరాలకు ా, ి, ీ ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | | | | | | | | |
| ి | | | | | | | | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  కాయ తింటాం.

.................................................

.................................................

2.  కారం.

.................................................

.................................................

3.  కలసి ఉంటాయి.

.................................................

.................................................

(ఇ) ి, ీ లతో వచ్చే అమ్మాయిల పేర్లతో ఖాళీలు నింపండి. వాక్యాలు రాయండి.

1.  జాన............. జానకి 2 వ తరగతి. పాట పాడింది.

2.  నీ.............మ ........... 3 వ ............. ఆట.............

3.  .............మల ........... 4 వ ............. కథ .............

4.  .............త .......... 5 వ .................. పేరు .............

(ఈ) కింది పదాలు చదవండి. వాటిలో ఎటు చదివినా ఒకేలా ఉండే పదాలు కొన్ని ఉన్నాయి. వాటిని ఏరి రాయండి.

| | | |
|---|---|---|
| పడగ | గిలక | సీసా |
| నంది | జామ | టమాట |
| కిటికి | వికటకవి | బిరబిర |
| విరివి | కలక | నటన |

1. ........................ 4. ........................

2. ........................ 5. ........................

3. ........................ 6. ........................

© SCERT not to be republished

(ఉ) కింది వాక్యాలను గీతల మధ్య అందంగా రాయండి.

గీత గిరగిర తిరిగింది

నీలిమ బిరబిర నడిచింది

పావని గబగబ చదివింది



(ఊ) కింది బొమ్మలను చూడండి. మీరూ గీయండి. పేర్లు రాయండి.





© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 17. ఆకుకూరలు



పాఠం

రండి రండి రారండి
ఆకుకూరలు కొనరండి
గోంగూర, తోటకూర
పాలకూర, మెంతికూర
ఆకుకూరలు తినరండి
కంటికి ఎంతో మేలండి

రండి రండి రారండి
ఆకుకూరలు కొనరండి
బచ్చలికూర, కొత్తిమీర
చుక్కకూర, చేమకూర
ఒంటికి ఎంతో బలమండి
అన్నీ తింటే మేలండి.



## వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని పాడండి. అభినయించండి.



(ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) మీ ఊరిలో దొరికే ఆకుకూరలు ఏవి?

(ఈ) ఆకుకూరలతో ఏమేం చేస్తారు?

(ఉ) కూరగాయలు అమ్ముతున్నట్లు, ఆకుకూరలు అమ్ముతున్నట్లు నటించండి.

## చదవండి

(అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. రండి రండి రారండి.
2. కంటికి ఎంతో మేలండి.
3. ఆకుకూరల పేర్లు గుర్తించి వాటి కింద గీత గీయండి.

(ఆ) గేయంలో( ు ) కొమ్ము, ( ూ ) కొమ్ముదీర్ఘం ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి. చదవండి.

(ఇ) కింది బొమ్మలను చూడండి, వాక్యాలను చెప్పండి. కింది వాక్యాల్లో ' ు ', ' ూ ' ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి. చదవండి.



పాప గుడికి బయలుదేరింది



దారిలో పూలదండలు కొన్నది



పూలదండలు పూజారికి ఇచ్చింది.

© SCERT not to be republished

(ఈ) కింది గళ్లలోని ('ు', 'ూ') తో ఉన్న అక్షరాలను తేడాతో చదవండి. వాటితో ఏర్పడే పదాలు చెప్పండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ు | కు | గు | చు | జు | టు | డు | తు | దు | ను | పు | బు | ము | యు | రు | లు | వు | శు | సు |
| ూ | కూ | గూ | చూ | జూ | టూ | డూ | తూ | దూ | నూ | పూ | బూ | మూ | యూ | రూ | లూ | వూ | శూ | సూ |

(ఉ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.







| పులి | | పాము | | మూడు | | ఆవు | | దూడ | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పు | లి | పా | ము | మూ | డు | ఆ | వు | దూ | డ |

(ఊ) కింద గీత గీసిన అక్షరాలలో తేడా గుర్తిస్తూ పదాలు చదవండి.

కుండ - కూజా    తుపాకి - తూనీగ    బురద - బూడిద

గుడి - గూడు    దురద - దూరం    మునగ - మూడు

చురుకు - చూరు    నురుగు - నూరుగురు    రుచి - రూపాయి

రాజు - జూలు    పులుసు - పూలు    సుడి - సూది

(ఎ) కింది అక్షరాలను కలుపుతూ పదాలు చదవండి. రాయండి.

క
గు
బ
త
అ
ద
ప



రువు



........................ ........................
........................ ........................
........................ ........................
........................

© SCERT not to be republished

(ఏ) కింది వాక్యాలు చదవండి.



* రూపాయికి మూడు గులాబీ పూలు.
* కాకిరంగు నలుపు.
* చింతకాయ పులుపు.
* ఆకుకూరలు తినడం మంచిది.
* దూడ పాలు తాగింది.



## రాయండి

(అ) కింది గళ్లలోని అక్షరాలకు ా ి ీ ు ూ ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | కా | | | | | | | | | | | | | | | | | |
| ి | కి | | | | | | | | | | | | | | | | | |
| ీ | కీ | | | | | | | | | | | | | | | | | |
| ు | కు | | | | | | | | | | | | | | | | | |
| ూ | కూ | | | | | | | | | | | | | | | | | |

(ఆ) పై అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

.................................... ....................................
.................................... ....................................

.................................... ....................................
.................................... ....................................

.................................... ....................................
.................................... ....................................

.................................... ....................................
.................................... ....................................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఇ) సరైన పదాలతో ఖాళీలను పూరించండి.**

**(పులుపు, ఆకుకూరలు, గులాబీ, గుడి)**

1. ........................ పూలు అందంగా ఉంటాయి.
2. చింతకాయ ........................
3. మనం ........................ తినాలి.
4. పావురం ........................ మీద ఉంది.

**(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి ' ా ' చేర్చి చదవండి. రాయండి.**

1. త నీ గ ........................
2. క తు రు ........................
3. గ డు ........................
4. య రి యా ........................
5. ప జా రి ........................



**(ఉ) కింది అక్షరాలకు ' ు (కొమ్ము)' ఉంచి చదవండి. రాయండి.**

ఉదా: గ ర వ – గురువు

1. ప ల స – ........................
2. న ద ర – ........................
3. ప ల ప – ........................
4. బ ర జ – ........................
5. బ డ గ – ........................
6. న ర గ – ........................

**(ఊ) గళ్లలోని పదాలు చదవండి. పక్షులు, జంతువులు వేరుచేసి రాయండి.**

| | | |
|---|---|---|
| ఆవు | పంది | కాకి |
| చిలుక | జింక | పావురం |
| పులి | బాతు | పాము |

| పక్షులు | జంతువులు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

© SCERT not to be republished

# కావాలి, కావాలి






© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 18. ఇటుక

పాఠం





ఇల్లు కట్టడం చూడండి.

సిమెంటు తెచ్చి ఇసుకను కలిపి

కిందా పైనా రాళ్ళను పేర్చి

పునాది కట్టడం చూడండి

ఇటుకలు పేర్చి సిమెంటు వేసి

గోడలు కట్టడం చూడండి

ఇనుము, సిమెంటు, కంకర కలిపి

కప్పును వేయడం చూడండి.



## వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని పాడండి. అభినయించండి.

(ఆ) బొమ్మను చూడండి. మాట్లాడండి.

(ఇ) గోడను దేనితో కడతారు?

(ఈ) ఇటుకలు ఎలా తయారుచేస్తారు?

(ఉ) కప్పును ఎలా వేస్తారు?

(ఊ) ఇల్లు కట్టాలంటే ఏవి కావాలి?

(ఎ) గేయాన్ని పొడిగించి పాడండి.



ఇల్లు కట్టడం చూడండి.

కలపను తెచ్చి ______________________

______________________

______________________



## చదవండి

(అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి?

పునాది కట్టడం చూడండి

కప్పును వేయడం చూడండి.

సిమెంటు, కలిపి, పునాది, చూడండి.

(ఆ) గేయంలో 'ఇ' ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి.

(ఇ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లోని **"ఇటుక"** పదానికి గుర్తించండి. '◯' చుట్టండి.



తట్టలో ఇటుకలు ఉన్నాయి.



తట్టను తలపై పెట్టుకొని ఇటుకలు తెస్తున్నారు.



ఇటుకలతో గోడ కడుతున్నారు.

©SCERT not to be republished

(ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించండి.



**ఇటుక**

| ఇ | టు | క |
|---|---|---|

| ఇ | టు | క |
|---|---|---|

(ఉ) కింది వాక్యాలను చదవండి. వాటిలో 'ఇ' అక్షరం ఉన్న పదాలకు '◯' చుట్టండి.

1. నీవు ఇంగువ వాసన చూశావా?
2. ఇనుప బీరువా బాగుంది.
3. ఇంటికి ఇరుకు గదులు ఉండకూడదు.
4. బండికి ఇరుసు ఉండాలి.
5. శీను, శివ ఇసుకలో ఆటలు ఆడారు.



(ఊ) కింది పదాలను గబగబా చదవండి.

1. అటుకులు చిటుకులు.
2. ఉరుకులు పరుగులు.
3. వాగులు వంకలు.
4. మందులు మాకులు.
5. అతుకులు గతుకులు.
6. ఆటలు పాటలు.

(ఎ) కింది అక్షరాలను కలిపి చదవండి. రాయండి.




..................................

..................................

..................................

..................................

..................................

© SCERT not to be republished

(ఏ) కింది వరసలలోని పదాలను చదవండి. ఆ వరసల్లో వేరుగా ఉన్నదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. కారు - జీపు - లారీ - దూడ
2. రవి - జలజ - నీరజ - వనజ
3. మంచం - పరుపు - ఆకు - దిండు
4. ఆవు - దూడ - పాలు - తలుపు



## రాయండి

(అ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.



1. ఇంటిని  తో కడతారు.

   ఇంటిని ........................ తో కడతారు.

2.  కి రంగు వేస్తారు.

   ........................ కి రంగు వేస్తారు.

3.  కింద  ఉంది.

   ........................ కింద ........................ ఉంది.

(ఆ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఇ | రు | సు | వ |
| ము | టు | ను | ల |
| త | ర | క | డు |

........................ ........................
........................ ........................
........................ ........................
........................ ........................

..........................................................................................
..........................................................................................
..........................................................................................
..........................................................................................

© SCERT not to be republished

# 19. ఎలుక - ఏనుగు

పాఠం



© SCERT not to be republished

అనగా అనగా ఒక ఎలుక, ఒక ఏనుగు. అవి రెండూ కలిసి మెలిసి ఉండేవి.

ఒకరోజు ఎలుక ఐస్‌క్రీం తినాలనుకున్నది. ఏనుగుకు చెప్పింది. ఎలుక ఏనుగుమీదికి ఎక్కింది. రెండూ కలిసి బజారుకు బయలుదేరాయి.

బజారులో ఐస్‌క్రీం బండిని చూశాయి. ఐస్‌క్రీం కొన్నాయి. ఐస్‌క్రీం తిన్నాయి.



## వినండి - మాట్లాడండి

(అ) పాఠం బొమ్మను చూడండి. ఎవరెవరు ఉన్నారు? ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఆ) ఎలుక ఏనుగుపైకి ఎందుకు ఎక్కింది?

(ఇ) ఎలుక ఎలా తింటుంది? ఏనుగు ఎలా తింటుంది? తేడాలు చెప్పండి.



## చదవండి

(అ) పాఠంలో ఎలుక, ఏనుగు, ఐస్‌క్రీం పదాలను గుర్తించండి. వాటి చుట్టూ '◯' చుట్టండి.

(ఆ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'ఎ' , 'ఏ', 'ఐ' లతో వచ్చే పదాలను గుర్తించి '◯' చుట్టండి.



పిల్లలు సర్కసులో ఎలుగుబంటిని చూశారు.



ఏనుగును కూడా చూశారు.



పులిని చూడాలంటే టికెట్టు ఐదు రూపాయలు.

(ఇ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టుల్లో గుర్తించండి.



ఎలుక ఏనుగు ఐదు

© SCERT not to be Republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఈ) కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| ఐదు | ఏడు | ఏమిటి |
| ఎనిమిది | ఎందరు | ఎలుకలు |
| ఐసు | ఎందుకు | ఎంతమంది |
| ఏతం | ఐరావతం | ఐసుబండి |
| ఏనుగు | ఎవరు | ఏరువాక |



**(ఉ) కింది వాక్యాలు చదవండి. ఎలుక ఏమన్నది? ఏనుగు ఏమన్నదో చెప్పండి.**

ఎలుక ఏనుగును కలిసింది.
ఎలుకను ఏనుగు ఇలా అడిగింది:
"నీకు ఏమి కావాలి?
ఐసు కావాలా? గింజలు కావాలా?
కాయ కావాలా? పండు కావాలా?"
ఎలుక "గింజలు కావాలి" అంది.
ఏనుగు "ఐదు రూపాయలు తీసుకురా" అంది.





© SCERT not to be republished

**(ఊ) కింది అక్షరాలు కలిపి పదాలు రాయండి.**

ఎ — వరు, కరం, డమ

ఏ — లకులు, నుగు, దుపు

ఐ — సు, దు, రావతం

........................ ........................ ........................
........................ ........................ ........................

........................ ........................ ........................
........................ ........................ ........................

........................ ........................ ........................
........................ ........................ ........................

(ఎ) కింది అక్షరాలను సరిచేసి పదాలను గీతలలో రాయండి :

ఉదా: రువువ – ఎరువు

కలువ – ..................

ఏగును – ..................

ఎరువ – ..................

రాఐతంవ – ..................



## రాయండి

(అ) ఆలోచించి ఖాళీలలో రాయండి.

1. పసుపురంగు పూవు ______________
2. మీరు చూసిన జంతువు ______________
3. పాప ______________ తాగింది.
4. నేను ______________ తరగతి.
5. నేను చూసిన సినిమా ______________ .



ఆ) కింది వాక్యాలను చదవండి. వాటిని గీతల్లో అందంగా రాయండి.

ఎలుక గింజలు తింటుంది.

..................................................

ఏనుగు చెరుకుగడ తింటుంది.

..................................................

పాండవులు ఐదుగురు.

..................................................

ఏరు దాటడానికి పడవ కావాలి.

..................................................



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 20. ఒక ఔటు

పాఠం



ఆ రోజు దీపావళి పండుగ. కోతి టపాకాయల దుకాణానికి వెళ్లింది.
టపాకాయలు, ఔట్లు కావాలని అడిగింది. కొన్ని టపాకాయలు, ఒక ఔటు కొన్నది.

© SCERT not to be republished





ఆ ఔటును కాల్చాలనుకుంది. కాని భయపడింది.



దారిలో ఒక నక్క కనిపించింది. నక్కను ఔటు కాల్చమని అడిగింది. ఓహో ఔటు కాల్చాలా?

ఔటంటే నాకు భయం అంది నక్క.

తోడేలు కనిపించింది. తోడేలును ఔటు కాల్చమని అడిగింది.

తోడేలు కూడా ఔటంటే భయం అన్నది.



ఇంకెవరైనా కాలుస్తారా, అని చూసింది. ఎవరూ కనపడలేదు. కోతికి ఓపిక పోయింది. ఔటును మంటలోకి విసిరింది.



ఔటు 'ఢాం' అని పేలింది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished



## వినండి - మాట్లాడండి

(అ) పాఠం బొమ్మను చూడండి-మాట్లాడండి.

(ఆ) ఔటు కథను చెప్పండి.

(ఇ) ఒకరు కోతి, ఇంకొకరు దుకాణదారులాగ అభినయిస్తూ మాట్లాడండి.

(ఈ) కోతి ఔటు కొన్నది. నీవైతే ఏవేమి కొంటావు?

(ఉ) టపాకాయలు ఎప్పుడెప్పుడు కాలుస్తారు?





## చదవండి

(అ) పాఠంలో ఒ, ఓ, ఔ అక్షరాలు ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి.

(ఆ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాలలో 'ఒ', 'ఓ', 'ఔ' అక్షరాలు ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి.



| | | |
|---|---|---|
| చిలుక నోటిలో ఒక కార్డు ఉంది. | చిలుక ఓడలో పోతున్నది. | చిలుక ఔటును పేలుస్తున్నది |

(ఇ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టుల్లో గుర్తించండి.




© SCERT not to be republished

**(ఈ) కమల చిలుకను అడిగింది. చిలుక జవాబులు చెప్పింది. వాటిని చదవండి.**





| కమల అడిగింది | - | చిలుక చెప్పింది |
|---|---|---|
| చింతకాయ పులుపు. ఔనా? కాదా? | - | కాదు. |
| మిరపకాయ కారం. ఔనా? కాదా? | - | ఔను. |
| ఉసిరికాయ వగరు. ఔనా? కాదా? | - | కాదు. |
| జామకాయ చేదు. ఔనా? కాదా? | - | కాదు. |
| మామిడిపండు తీపి. ఔనా? కాదా? | - | ఔను. |
| అరటిపండు తీపి ఔనా? కాదా? | - | ఔను. |

చిలుక జవాబులు సరైనవేనా? ఏవి తప్పుగా చెప్పింది. వాటికి మీరు సరైన జవాబులు చెప్పండి.

**(ఉ) కింది వాక్యాలు చదవండి."ఒ, ఓ, ఔ" అక్షరాలున్న పదాలను గుర్తించి వాటి కింద గీత గీయండి.**

ఒడిలో బొమ్మల పోటీ పెట్టారు.
ఓబులేసు ఒంటె బొమ్మ గీశాడు.
గోపి ఓడ బొమ్మ గీశాడు.
విమల ఔటు బొమ్మ గీసింది.
పోటీలో ఓబులేసు గెలిచాడు.





## రాయండి

**(అ) కింద గళ్లలో అక్షరాలు రాయండి.**

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఆ) కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

ఒకటి ఓడ ఔటు

(ఇ) కింది పదాల వరసను సరిచేసి వాక్యాలను గీతల్లో అందంగా రాయండి.

1. విజయకు రూపాయి ఒక కావాలి.

విజయకు ఒక రూపాయి కావాలి.

2. ఉంది ఓడ నీటిమీద

3. కావాలి ఔటు ఒక పావనికి

4. ఒంటెను అంటారు ఎడారి ఓడ.



(ఈ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి. వాక్యాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| గ | ప | టు | ఏ |
| ఎ | ఒ | ఐ | ఔ |
| టి | డ | పా | క |
| రా | డు | ఓ | ర |

© SCERT not to be republished

(ఉ) కింది ఔటు బొమ్మను గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి. ఔటు పేలుస్తున్నట్టు అభినయించండి.



(ఊ) కింది బొమ్మను చూడండి. బొమ్మలో ఏమేమి ఉన్నాయి. వాటి పేర్లు రాయండి. కథను ఊహించి చెప్పండి.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 21. చందమామ రావే

పాఠం

చందమామ రావే
జాబిల్లి రావే
కొండెక్కి రావే
గోగుపూలు తేవే
బండెక్కి రావే
బంతిపూలు తేవే
తేరుమీద రావే
తేనెపట్టు తేవే
అన్నిటిని తేవే
అందరికి ఇవ్వవే!





## వినండి - మాట్లాడండి



(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం బొమ్మలను చూడండి. మాట్లాడండి.

(ఇ) చందమామను అమ్మ ఏమేమి తెమ్మని అడిగింది?

(ఈ) నీ దగ్గరకు చందమామ వస్తే నీవు ఏమి అడుగుతావు?

(ఉ) బంతిపూలను దేనికి వాడతారు?

(ఊ) నీకు ఏ ఏ పూలంటే ఇష్టం.



## చదవండి

(అ) గేయంలో టీచర్ చెప్పిన వాక్యాలను, పదాలను గుర్తించండి.

(ఆ) గేయంలో 'వే' తో ముగిసే పదాలను గుర్తించండి, '◯' చుట్టండి.

(ఇ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. పదాలను చదవండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.




(ఈ) కింది గళ్లలోని అక్షరాలను చదవండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ె | కె | గె | చె | జె | టె | డె | తె | దె | నె | పె | బె | మె | యె | రె | లె | వె | శె | సె |
| ే | కే | గే | చే | జే | టే | డే | తే | దే | నే | పే | బే | మే | యే | రే | లే | వే | శే | సే |

© SCERT not to be republished

(ఉ) కింది పదాలను చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కెరటం | మెరుపు | కేక | నేల | దేగ | లేడి |
| గెల | సెలవు | గేదె | పేరు | తేనె | వేరు |
| చెరుకు | వెలుగు | చేప | బేరం | దేవి | సేవ |
| టెంకాయ | నెమలి | జేబు | మేక | అరటిగెల | రేవు |
| తెలుపు | పెరుగు | టేకు | రేగు | మేనమామ | నేయి |

(ఊ) కింద గీత గీసిన అక్షరాలలో తేడా గుర్తిస్తూ పదాలు చదవండి.

1. గెల – గేదె
2. చెరుకు – చేను
3. జెండా – జేబు
4. టెంకాయ – టేకు
5. తెలుగు – తేట
6. నెల – నేల
7. పెరుగు – పేరు
8. మెడ – మేడ
9. రెండు – రేగుపండు

(ఎ) కింది వాక్యాలు చదవండి. జవాబులు చెప్పండి.

నీ పేరు ఏమిటి?
నీవు ఏ తరగతి?
మీ ఊరి పేరు ఏమిటి?
ఆదివారంనాడు ఏం చేశావు?
నీవు ఏ ఏ ఆటలు ఆడతావు?
నీవు ఏమేమి తింటావు?





## రాయండి

(అ) కింది అక్షరాలకు ‘ ె ’, ‘ ే ’ ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | కె | | | | | | | | | | | | | | | | | |
| ే | కే | | | | | | | | | | | | | | | | | |

(ఆ) పై అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

........................ ........................ ........................
........................ ........................ ........................

........................ ........................ ........................
........................ ........................ ........................

© SCERT not to be republished

(ఇ) కింది బొమ్మలను చూడండి. వాటినిబట్టి ఖాళీలలో సరైన పదాలు రాయండి.

    

........................ ల కూర     అరటి ........................

........................ పాలు     ........................ సీసా

........................ ఈక

(ఈ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  అందంగా ఉంటుంది.

   ........................ అందంగా ఉంటుంది.

2. దేవుడికి  కొడతారు.

   దేవుడికి ........................ కొడతారు.

3. చెరువులో  ఉంటాయి.

   చెరువులో ........................ ఉంటాయి.

4.  కు  కు పరుగుపందెం.

   ........................ కు ........................ కు పరుగుపందెం.



(ఉ) కింది పట్టికను పూరించండి.

| | ా | ి | ీ | ు | ూ | ె | ే |
|---|---|---|---|---|---|---|---|
| క | కాయ | కిటుకు | కీటకం | కుండ | కూర | కెరటం | కేక |
| గ | | | | | | | |
| బ | | | | | | | |
| న | | | | | | | |
| ప | | | | | | | |

© SCERT not to be republished

పాఠం

# 22. కోతి బావ



కోతి బావకు పెళ్ళంట
కొండా కోనా విడిదంట
కుక్కలు నక్కలు వచ్చాయి.
పూలు పండ్లూ తెచ్చాయి.
ఎలుకలు, పిల్లులు వచ్చాయి.
బియ్యం, పప్పులు తెచ్చాయి.

కోడి, కొంగా వచ్చాయి.
రోలూ రోకలి తెచ్చాయి.
పప్పులు మెత్తగా దంచాయి.
పిండి వంటలు చేశాయి.
కోతుల పెళ్లి చేశాయి.
కడుపు నిండా మెక్కాయి.



## వినండి - మాట్లాడండి



(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏ ఏ జంతువులు, పక్షులు ఉన్నాయి?

(ఇ) జంతువులన్నీ ఒక చోటికి ఎందుకు చేరాయి?

(ఈ) ఎవరి పెళ్ళి జరుగుతోంది?

(ఉ) కోతిబావ పెళ్ళికి ఎవరెవరు వచ్చారు? ఏమేమి తెచ్చారు?

(ఊ) మీకు తెలిసిన పిండివంటల పేర్లు చెప్పండి? మీకు ఏది ఇష్టమో చెప్పండి?



## చదవండి

(అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. కోతి బావకు పెళ్లంట.
2. రోలూ రోకలి తెచ్చాయి
3. కొండ, పిండివంటలు, రోలు, పూలు

(ఆ) 'యి' చివర ఉన్న పదాలను గేయంలో గుర్తించండి, చదవండి.

(ఇ) గేయంలో 'ొ', 'ో' అక్షరాలను గుర్తించి '◯' చుట్టండి. చదవండి.

(ఈ) కింది బొమ్మలను చూడండి. వాక్యాలు చెప్పండి. వాక్యాలలోని 'ొ', 'ో' గల పదాలను గుర్తించండి.



కొమ్మపైన కోతి ఉంది.



కోతి కొయ్యలో మేకు పీకింది.



కోతి తోక తెగింది.

© SCERT not to be republished

(ఉ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.



కొండెకోతి

కొం డె కో తి



కొడవలి

కొ డ వ లి



గొడుగు

గొ డు గు



గోడమీదకోతి

గో డ మీ ద కో తి

(ఊ) కింది గళ్లలోని అక్షరాలను చదవండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ొ | కొ | గొ | చొ | జొ | టొ | డొ | తొ | దొ | నొ | పొ | బొ | మొ | యొ | రొ | లొ | వొ | శొ | సొ |
| ో | కో | గో | చో | జో | టో | డో | తో | దో | నో | పో | బో | మో | యో | రో | లో | వో | శో | సో |

(ఎ) కింది పదాలను చదవండి.

కొంగ – కోతి

గొడుగు – గోడ

డొంక – డోలు

తొండ – తోక

దొంగ – దోమ

పొగ – పోటీ

మొసలి – మోకాలు

రొద – రోలు

సొరకాయ – సోడా



© SCERT not to be republished

(ఏ) కింది వాక్యాలు చదవండి.

1. పాప చేతిలో పలక ఉంది.
2. కోతి తలమీద టోపీ ఉంది.
3. కొంగ నోటిలో చేప ఉంది.

## రాయడం

(అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | | | | | | | | |
| ి | | | | | | | | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | | | | | | | | |
| ు | | | | | | | | | | | | | | | | | | |
| ూ | | | | | | | | | | | | | | | | | | |
| ె | | | | | | | | | | | | | | | | | | |
| ే | | | | | | | | | | | | | | | | | | |
| ొ | | | | | | | | | | | | | | | | | | |
| ో | | | | | | | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.


.........................
.........................


.........................
.........................


.........................
.........................


.........................
.........................


.........................
.........................


.........................
.........................


.........................
.........................


.........................
.........................

(ఇ) కింది బొమ్మల ఆధారంగా వాక్యాలు రాయండి

1.  గింజలు తింటుంది. కోడి గింజలు తింటుంది.

2.  కాయలు తింటుంది. ..........................

3.  చేపలు తింటుంది. ..........................

4.  ఆకులు తింటుంది. ..........................

5.  జంతువులను తింటుంది. ..........................

6.  పురుగులను తింటుంది. ..........................

7.  లు మురికినీటిలో ఉంటాయి. ..........................

8. సీతకు  కావాలి. ..........................

© SCERT not to be republished

(ఈ) కింది బొమ్మ ఆధారంగా వాక్యాలు రాయండి.

కాకి
కొంగ
కోడి
నెమలి
చిలుక
కోకిల



మేక
జింక
కోతి
ఎలుక
ఏనుగు
ఉడత

ఉదా : కాకి, మేక ఆటలు ఆడాయి.

కొంగ, జింక ..............................

........................................................

........................................................

........................................................

........................................................

(ఉ) కింది గళ్లలోని పదాలు చదవండి. వాటితో వాక్యాలు చెప్పండి. రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఆడుకుందాం | మీద | కావాలి | ఆట |
| గుడి | టోపీ | దేవుని | ఎండాకాలం |
| బొంగరం | వానాకాలం | పొడవు | తోక |
| ఉంది | కోతి | కొండ | గొడుగు |

ఉదా: బొంగరం ఆట ఆడుకుందాం.

........................................................

........................................................

........................................................

........................................................

© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

పాఠం

# 23. గౌరి సైకిలు



గౌరి గౌరి చిన్నారి గౌరి
కొత్త సైకిలు కావాలన్నది
నాన్న సైకిలు కొన్నాడు
మెల్లిగ తొక్కాలన్నాడు
చెంగున సైకిలు ఎక్కింది
ట్రింగున బెల్లు కొట్టింది
గౌరి తమ్ముడు విన్నాడు
నేనూ వస్తానన్నాడు.



## వినండి - మాట్లాడండి

(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం బొమ్మ చూడండి. తరువాత ఏమౌతుందో చెప్పండి.

(ఇ) పాప సైకిలుకు నీవు చూసిన సైకిలుకు తేడాలు చెప్పండి.

(ఉ) గౌరి సైకిలు ఎక్కి ఎక్కడికి పోతున్నది?

(ఊ) సైకిలుమీద ఏమేం తీసుకొనిపోతారు?





## చదవండి

(అ) కింది బొమ్మలను చూడండి. వాక్యాలు చెప్పండి. కింది వాక్యాలలోని ‘ ా ’, ‘ ై ’ ఉన్న పదాలకు ‘◯’ చుట్టండి.







గౌరి సైకిలు నుండి జారిపడింది.

గౌరి సైకిలు తొక్కుతున్నది.

గౌరి మళ్లీ లేచి సైకిలు తొక్కింది.

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.



గౌరి

| | |
|---|---|
| గౌ | రి |



సైకిలు

| | | |
|---|---|---|
| సై | కి | లు |



గౌను

| | |
|---|---|
| గౌ | ను |



రైలు

| | |
|---|---|
| రై | లు |

(ఇ) కింది గళ్లలోని అక్షరాలు చదవండి. వాటితో పదాలు చెప్పండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ై | కై | గై | చై | జై | టై | డై | తై | దై | నై | పై | బై | మై | యై | రై | లై | వై | శై | సై |
| ౌ | కౌ | గౌ | చౌ | జౌ | టౌ | డౌ | తౌ | దౌ | నౌ | పౌ | బౌ | మౌ | యౌ | రౌ | లౌ | వౌ | శౌ | సౌ |

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఈ) కింది పదాలు చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కైక | - | కౌలు | గైడు | - | గౌరి |
| చైను | - | చౌక | జైలు | - | జౌళి |
| టైరు | - | టౌను | తైలం | - | తౌడు |
| దైవం | - | దౌడు | పైరు | - | పౌడరు |
| మైకు | - | మౌనం | రైలు | - | రౌతు |

**(ఉ) కింది పదాలు చదవండి.**

| | | |
|---|---|---|
| మౌనిక | మైసూరుపాకు | నీకైనా నాకైనా |
| పౌరుడు | రైలుబండి | వాడైనా వీడైనా |
| నౌకరు | మైదాపిండి | ముందైనా వెనకైనా |
| గోడౌను | సైకిలు టైరు | ఎండైనా వానైనా |
| కౌముది | అరవై ఆరు | రేపైనా మాపైనా |

© SCERT not to be republished

**(ఊ) కింది వాక్యాలు చదవండి. ై, ౌ గల పదాలు గుర్తించి '◯' చుట్టండి.**



1. మా ఊరిలో వరిపైరు బాగా పెరిగింది.
2. మైదాపిండి చపాతీలు బాగుంటాయి.
3. టౌనుకు పోదాం రండి.
4. సైకిలు టైరు పగిలింది.
5. గౌరి ఎరుపు రంగు గౌను వేసుకొంది.

**(ఎ) కింది వాక్యాలు చదవండి. తప్పో, ఒప్పో చెప్పండి.**



1. సైకిలు గాలిలో ఎగురుతుంది.
2. గేదెలు పౌడరు పూసుకుంటాయి.
3. దైవం అంటే దేవుడు.
4. ఆవులు తౌడు తింటాయి.

(ఏ) కింది ఖాళీలలో సరిపోయే పదం ఉంచి చదవండి. రాయండి.

(మైకు, సైకిలు, చైను, జైలు, పైసలు).

1) ఒక రూపాయికి నూరు ........................

2) ........................ టైరు పగిలింది.

3) సైకిలు ........................ ఊడింది.

4) దొంగలను ........................ లో ఉంచారు.

5) ........................ లో పాటలు వినిపించాయి.

(ఐ) కింది బొమ్మలను చూడండి. ఏవేవి ఎన్ని ఉన్నాయో రాయండి.

1.  ఒక నెమలి.

2.  ........................

3.  ........................

4.  ........................

5.  ........................

6.  ........................

7.  ........................

8.  ........................



## రాయండి

(అ) కింది అక్షరాలకు ై, ౌ చేర్చి చదవండి. వాటితో వచ్చే పదాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ై | కై | గై | | | | | | | | | | | | | | | | |
| ౌ | కౌ | | | | | | | | | | | | | | | | | |

........................ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.





........................ ........................ ........................
........................ ........................ ........................





........................ ........................ ........................
........................ ........................ ........................

(ఇ) కింది బొమ్మలను చూసి వాక్యాలు రాయండి.

........................ మీద ........................ ఉంది.

........................ ముందు........................ ఉంది.

........................ వెనుక ........................ ఉంది.



(ఈ) కింది ఖాళీలలో సరైన పదాలు రాయండి.

1. దైవం అంటే.......................................................

2. తైలం అంటే.......................................................

3. రూపాయకు పైసలు ..............................................

4. మైసూరుపాకులోని ఊరు ......................................

5. పందిరిమంచంలో జంతువు ......................................

©SCERT not to be republished

(ఉ) కింది ఖాళీలలో రాయండి.

ఉదా: పదికి ఒకటి కలిపితే పదకొండు. నలభైకి నాలుగు కలిపితే ..............................

ఇరవైకి రెండు కలిపితే ........................ఏభైకి ఐదు కలిపితే..............................

నలభైకి మూడు కలిపితే ......................అరవైకి ఆరు కలిపితే ............................

(ఊ) కింది వాక్యాలు గీతలలో అందంగా రాయండి.

రైలులో గౌతమి ఊరికి పోయింది.

మామిడి తోటను చూసింది.

మామిడి కాయలు కోసింది.

................................................................................................

................................................................................................

................................................................................................

© SCERT not to be republished

(ఎ) కింది బొమ్మను చూడండి. కథ చెప్పండి. వాక్యాలు రాయండి.



................................................................................................

................................................................................................

................................................................................................



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

పాఠం

# 24. నెమలి పింఛం



జంగుకు శంఖం దొరికింది.

జంగు శంఖం ఊదాడు.

శంఖం "భం! భం" మోగింది.



ఆకాశంలో మబ్బులు కమ్మాయి.

నెమలి పింఛాన్ని విప్పింది.

పింఛం మిలమిలా మెరిసింది.



గుడిలో గంట ఉంది.

పూజారి గంటను కొట్టాడు.

గంట ఠంగున మోగింది.



గుడిలో ఢంకా ఉంది.

హారతికి వేళయింది.

ఢంకా ఢమ ఢమ మోగింది.

© SCERT not to be republished

## వినండి - మాట్లాడండి

(అ) గంట ఠంగున మోగుతుంది కదా! ఇలా ఇంకా ఠంగున మోగేవి ఏవి?

(ఆ) 'మిలమిల' మెరిసేవి ఏవి?

## చదవండి

(అ) 'ఖ', 'ఛ', 'ఢ', ఠ అక్షరాలున్న పదాలను పాఠంలో, వర్ణమాలలో గుర్తించండి. చదవండి.

(ఆ) కింది బొమ్మలను చూడండి. వాక్యాలను చెప్పండి. గీత గీసిన పదాలు చదవండి.



శేఖరు నెమలి పింఛం అమ్ముతున్నాడు.



రేఖ ఒక నెమలి ఈక అడిగింది.

© SCERT not to be republished

(ఇ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టుల్లో గుర్తించండి.









| శంఖం | పింఛం | పాఠశాల | ఢంకా |
|---|---|---|---|
| శం ఖం | పిం ఛం | పా ఠ శా ల | ఢం కా |

**(ఈ) కింది గళ్లల్లోని అక్షరాలను చదవండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | ఖా | ఖి | ఖీ | ఖు | ఖూ | ఖె | ఖే | ఖై | ఖొ | ఖో | ఖౌ | ఖం |
| ఛ | ఛా | ఛి | ఛీ | ఛు | ఛూ | ఛె | ఛే | ఛై | ఛొ | ఛో | ఛౌ | ఛం |
| ఠ | ఠా | ఠి | ఠీ | ఠు | ఠూ | ఠె | ఠే | ఠై | ఠొ | ఠో | ఠౌ | ఠం |
| ఢ | ఢా | ఢి | ఢీ | ఢు | ఢూ | ఢె | ఢే | ఢై | ఢొ | ఢో | ఢౌ | ఢం |



**(ఉ) కింది బొమ్మలు ఆధారంగా చదవండి. వాక్యాలు రాయండి.**

1. కమఠం అంటే  ..............................

2. కంఠం అంటే  ..............................

3. పాఠశాల అంటే  ..............................

4. ఖరం అంటే  ..............................

**(ఊ) కింది వాక్యాలు చదవండి. జవాబులు చెప్పండి. రాయండి.**

1. పాఠశాల అంటే ఏమిటి? ..............................
2. శంఖం ఊదితే ఏమవుతుంది? ..............................
3. ఢంకా ఎలా మోగుతుంది? ..............................
4. ఏనుగు ముఖంతో ఉండే దేవుడు ఎవరు? ..............................

© SCERT not to be republished



## రాయండి

(అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. వాటితో వచ్చే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం | ః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | | | | | | | | | | | | | |
| ఛ | | | | | | | | | | | | | |
| ఠ | | | | | | | | | | | | | |
| ఢ | | | | | | | | | | | | | |

............................ ............................ ............................

............................ ............................ ............................

(ఆ) గళ్లలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| గాడిద | పాఠశాల | అందంగా | అంటే |
| గొంతు | ఉంటుంది | ఢమఢమ | ఖరం |
| కమఠం | మోగింది | నెమలి | కంఠం |
| బడి | పింఛం | ఢంకా | తాబేలు |

ఉదా: నెమలి పింఛం అందంగా ఉంటుంది.

............................................................

............................................................

............................................................

............................................................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

పాఠం

# 25. రాముడి రథం



రంగాపురం గ్రామంలో రామాలయం ఉంది. శ్రీరామనవమి పండగ వచ్చింది. రాముని ఊరేగింపు కోసం రథాన్ని అలంకరించారు. రాముణ్ణి రథంమీద ఉంచారు. రాముడికి పూలమాల వేశారు. గంధం పూశారు. రకరకాల ఫలాలు తెచ్చారు. ఊరిలోని వారందరూ వచ్చారు. భక్తితో భజనలు చేశారు. రాముణ్ణి ఊరంతా ఊరేగించారు.



## వినండి - మాట్లాడండి



(అ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.
(ఆ) ఫలం అంటే పండు. మీ ఊరిలో దొరికే పండ్ల పేర్లు చెప్పండి.
(ఇ) నీకు ఇష్టమైన దేవుడి పేరు చెప్పండి. ఎందుకు?
(ఈ) మీ ఊరిలో ఊరేగింపులు ఎప్పుడెప్పుడు చేస్తారు?



## చదవండి

(అ) కింది వాక్యాలు, పదాలు చదవండి. పాఠంలో అవి ఎక్కడున్నాయో చూడండి. వాటికింద గీత గీయండి.

1. రథాన్ని అలంకరించారు.
2. ఊరంతా ఊరేగించారు.
3. రథం, భజనలు, ఫలాలు

(ఆ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో థ, ధ, ఫ, భ అక్షరాలున్న పదాలను గుర్తించండి. '◯' చుట్టండి.



దేవుణ్ణి రథంమీద ఊరేగించారు.



గుడిలో భజన చేశారు.



పళ్లెంలో సీతాఫలాలు ఉన్నాయి.

(ఇ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను గుర్తించండి. ఆ అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.













© SCERT not to be republished

(ఈ) 'థ' గుణింతం చదవండి. ధ, ఫ, భ గుణింతాలను రాయండి. చదవండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| థ | థా | థి | థీ | థు | థూ | థె | థే | థై | థొ | థో | థౌ | థం |
| ధ | | | | | | | | | | | | |
| ఫ | | | | | | | | | | | | |
| భ | | | | | | | | | | | | |

(ఉ) కింది వాక్యాలు తప్పులు లేకుండా గబగబా చదవండి. ఎవరెవరు ఏం చేస్తారో చెప్పండి.



భవాని ఒకటో తరగతి చదువుతున్నది.

రాధ కూడా ఒకటో తరగతి చదువుతున్నది.

భవాని సీతాఫలం తింటుంది. కానీ రాధ సీతాఫలం తినదు.



రాధ జామపండు తింటుంది.

రాధ, భవాని రోజూ ఆటలు ఆడతారు. కథలు వింటారు.



## రాయండి

(అ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి. వాక్యాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| థ | ప | స | క |
| న | ఠ | ధ | భ |
| ర | ఫ | బ | ల |
| శ | ఖ | గ | ం |

© SCERT not to be republished

**(ఆ) కింది పేర్లు చదవండి. అమ్మాయిలు, అబ్బాయిల పేర్లను విడదీసి రాయండి.**

భగవంతరావు, మాధవి, శాంభవి, రేఖ, సురేఖ, రాధ, వసుంధర, శోభ, భగవాను, సుధ, భవాని, ఖలీలు, భలేరావు, ఖాజా, భారతి, అనిత, ఖాసిం.

| అమ్మాయిలు | అబ్బాయిలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

**(ఇ) కింది బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాని పేరు రాయండి. దాన్ని గురించి రెండు వాక్యాలను రాయండి.**



1. ..........................................................................................

2. ..........................................................................................

© SCERT not to be republished